# నేటి శిశు ఆరోగ్యమే రేపటి దేశ సౌభాగ్యం..!

ప్రతి వెయ్యి మంది జన్మించిన 5 ఏండ్ల లోపు శిశువుల్లో మరణించిన వారి సంఖ్యను శిశు మరణాల రేటు(ఇన్ఫాంట్ మోర్టాలిటీ రేట్, ఐయంఆర్)గా వర్ణిస్తారు. దేశ శిశు మరణాల రేటు ఆధారంగా ఆ దేశ ప్రజల ఆరోగ్య సంక్షేమం ఉంటుందని మనకు తెలుసు. ఇటీవల విడుదల చేసిన రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం ప్రస్తుత శిశు మరణాల రేటు 28 (ప్రతి 1000 శిశు జననాల్లో 28 మరణాలు) ఉందని తెలుస్తున్నది. గత వివరాల ప్రకారం భారత దేశ శిశు మరణాల రేటు 44 నుంచి నేడు 28కి తగ్గించడం కొంత విజయమే అయినా ఈ సమస్యను ప్రధానమైందని తలచి మరింత కృషి చేయాల్సి ఉందని గమనించాలి.

ప్రపంచ దేశాల శిశు మరణాల రేటు:

యూనిసెఫ్ నివేదిక ప్రకారం శిశు మరణాల రేటు అతి తక్కువగా ఉన్న దేశాల జాబితాలో 1.54తో ఐస్‌లాండ్, 1.56తో సాన్ మరీనో, 1.65తో ఎస్టోనియా, 1.76తో స్లోవియా, 1.79తో నార్వే, 1.82తో జపాన్, 1.85తో సింగపూర్, 1.88తో ఫిన్‌లాండ్, 1.95తో మాంటెనిగ్రో, 2.15తో స్వీడెన్‌లు ఆదర్శంగా నిలుస్తున్నాయి. 2022లో ప్రపంచ దేశాల సగటు శిశు మరణాల రేటు 27 ఉంది. అత్యధిక శిశు మరణాల రేటు నమోదైన దేశాల జాబితాలో సియెరా లియోన్‌లో 80, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లో 76, సొమాలియాలో 73, నైజీరియాలో 72, కాంగోలో 64, సౌత్ సూడాన్‌లో 63, మాలిలో 59 అగ్రభాగాన నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా 5 ఏండ్ల లోపు వయస్సు ఉన్న శిశువుల్లో ఏడాదికి 4 మిలియన్లు (75 శాతం) మరణాలు నమోదు అవుతున్నాయి. 2020లో తొలి మాసంలోనే 2.4 మిలియన్లు, 1 మిలియన్ తొలి గంటలో (5 ఏండ్ల లోపు మరణాల్లో 47 శాతం) శిశు మరణాలు నమోదు కావడం విచారకరం. ఆఫ్రికన్ ప్రాంతంలో ఏడాది లోపు శిశువుల మరణాల రేటు 52 ఉండగా, యూరోప్ ప్రాంతంలో 7 ఉన్నది.

భారతంలో శిశు మరణాల రేటు:

గ్రామీణ భారతంలో ఐయంఆర్ 48 నుంచి 31 వరకు, పట్టణాల్లో 29 నుంచి 19 వరకు తగ్గడం గమనించారు. అంతర్ రాష్ట్రాలు, పట్టణాలు, గ్రామాల మధ్య శిశు మరణాల రేటులో వ్యత్యాసాలు కొన్ని ప్రమాదకర వాస్తవాలను వెల్లడిస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా శిశు మరణాల రేటు తగ్గినా ప్రతి 36 మంది శిశువుల్లో ఒకరు ఏడాది లోపు మరణించడం గమనించారు. భారతదేశంలో క్రమంగా శిశు మరణాల రేటు తగ్గినప్పటికీ మన ఇరుగుపొరుగు దేశాలతో పోల్చితే మనం వెనుకబడి ఉన్నామని తెలుస్తున్నది. బంగ్లాదేశ్, నేపాల్‌లలో ఐయంఆర్ 24, భూటాన్‌లో 23, శ్రీలంకలో 6 ఉండగా పాకిస్థాన్‌లో మాత్రం 56 వరకు ఉండడం గమనించాలి. పెద్ద దేశాలైన బ్రెజిల్, చైనాల కన్న భారత శిశు మరణాల రేటు ఎక్కువగా ఉందని తెలుస్తున్నది.

భారత రాష్ట్రాల శిశు మరణాల రేటు:

భారత రాష్ట్రాల్లో అత్యల్ప ఐయంఆర్ మిజోరాంలో 3, కేరళలో 6 నమోదైంది. చిన్న రాష్ట్రాల్లో శిశు మరణాలు తక్కువగా నమోదు కావడం గమనించారు. యంపిలో 43, యూపిలో 38, ఛత్తీస్‌ఘడ్‌లో 38, బీహార్‌లో 27, ఝార్ఖండ్‌లో 25 శిశు మరణాల రేటు అధికంగా ఉండడం విచారకరం. దేశంలో తొలి పుట్టిన రోజు ఉత్సవాలు జరుపుకోకుండానే శిశువులు తుది శ్వాస విడవడం గర్హనీయం. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం భారతీయ శిశువుల్లో పోషకాహారలోపం అధికంగా ఉండడంతో సాధారణ బాల్య జబ్బులైన డయేరియా, న్యుమోనియా, మలేరియా లాంటి అనారోగ్యాలకు కూడా శిశు మరణాలకు బలికావడం జరగడం సోచనీయం. పోషకాహారలోపంతో వ్యాధినిరోధకశక్తి పడిపోవడం, మరణాల రేటు పెరగడం సహజంగా జరుగుతోంది.

తెలుగు రాష్టాల శిశు మరణాల రేటు:

2022లో ఆంధ్రలో 24, తెలంగాణలో 21 శిశు మరణాల రేటు ఉండడం విచారకరమే. 2021లో దేశంలో ఐయంఆర్ 30 ఉండగా పట్టణాల్లో 20, పల్లెల్లో 34గా నిర్ధారించబడింది. తెలంగాణలో శిశు మరణాల రేటు 23 (గ్రామీణంలో 26, పట్టణాల్లో 18), ఆంధ్రప్రదేశ్‌లో 25 (గ్రామీణంలో 28, పట్టణాల్లో 19గా నమోదైంది. 2018లో ఐయంఆర్ దేశంలో 32, తెలంగాణలో 27, ఆంధ్రప్రదేశ్‌లో 29గా నిర్ధారిణచబడిన విషయం మనకు తెలుసు. 2014లో తెలంగాణలో ఐయంఆర్ 39 ఉండేదని గమనించాలి. తెలంగాణలో మాతశిశు సంక్షేమశాఖ చేపట్టిన చర్యలతో ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవాలు పెరగడం, మాతాశిశు ఆరోగ్యం కొంత మరుగు పడడం గమనించబడింది.

శిశు మరణాలకు కారణాలు – పరిష్కార మార్గాలు:

శిశు సంబంధ ఔషధాల కొరత, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బంది లేమి, త్రాగే నీటి అలభ్యత, పోషకాహారలోపం లాంటి సమస్యలు ప్రజారోగ్యాన్నే కాకుండా శిశు మరణాల రేటును ప్రభావితం చేస్తున్నాయని విధితమవుతోంది. తీవ్రాతితీవ్రమైన పోషకాహారలోపం (సివియర్ అక్యూట్ మాల్‌న్యూట్రిషన్, యస్ఏయం) భారతీయ బాలల్లో ప్రమాదకరంగా మారింది. ఒక మోస్తారు పోషకాహారలోపం(మాడరేట్ మాల్‌న్యూట్రిషియన్, యంఏయం)తో బాధ పడుతున్న భారత బాలలు కూడా మరణాల అంచున ఉన్నారని అర్థం అవుతున్నది. భారత్‌లో తక్కువ బరువు కలిగిన శిశు జననాలు మరో తీవ్ర సమస్యగా నిలుస్తున్నది. ఇండియాలో ఆసుపత్రి ప్రసవాలు కొంత పెరిగిన, అన్ని ఆసుపత్రుల్లో సమాన అవసర వసతులు లేవని, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బంది కొరత కూడా ఐయంఆర్ సమస్యాగ్నికి ఆజ్యం పోస్తున్నది. భారతీయ మాతల్లో పోషకాహార సమస్య కూడా శిశు ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నది. తాజా నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వే వివరాల ప్రకారం 15–49 ఏండ్ల వయస్సుగల భారత గర్భిణి స్త్రీల్లో 52 శాతం రక్తహీనతతో బాధ పడుతున్నట్లు తెలుస్తున్నది. తల్లి బిడ్డల్లో రక్తహీనతతో మాతశిశు ఆరోగ్యం దెబ్బ తింటున్నది. ప్రభుత్వాలు జిడీపీలో ఒక్క శాతం మాత్రమే వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం సమస్య తీవ్రతను జటిలం చేస్తున్నది. ఢిల్లీ, త్రిపుర లాంటి రాష్ట్రాలు జిడిపిలో 10 శాతం వరకు వైద్య ఆరోగ్యాలకు వెచ్చించడం హర్షదాయకం, అనుసరణీయం.

నేటి శిశువులే రేపటి పౌరులు. నేటి శిశు ఆరోగ్యమే రేపటి దేశ సౌభాగ్యం. శిశు రక్షణ మనందరి భాద్యత. శిశు ఆరోగ్య యజ్ఞంలో ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు తమ తమ కర్తవ్యాలను నిర్వహించాలి. పోషకాహార భద్రత ప్రాథమిక మానవ హక్కు కావాలి. శిశు మరణాలు జాతికి మాయని మచ్చలని, పోషకాహార లభ్యతే సరైన ఔషధమని గుర్తిద్దాం. మాతశిశు ఆరోగ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యమని ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. కుటుంబాలకు పోషకాహార భద్రత కల్పిద్దాం. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు విరబూసేలా ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలి. మన పిల్లలే మన దేశ భవ్య భవిత వెలుగులని నమ్ముదాం. శిశు చిరునవ్వులే కుటుంబ సభ్యుల ఆరోగ్యాలకు కారణమని తెలుసుకుందాం. వంశాంకురాలైన శిశువులను కళ్ళల్లో పెట్టుకొని పెంచుకుందాం.



డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# కాకుమాను జ్యోతికి భారత ఉత్తమ సేవారత్న పురస్కారం!





హైదరాబాద్ జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: హె?లీ ప్రిన్స్ విద్యా వైద్య ఆధ్యాత్మిక సాంస్కృతిక స్వచ్ఛంద సేవాసంస్థ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చందానగర్ లింగంపల్లి లో భారత ఉత్తమ సేవా రత్న పురస్కారాలు–2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సేవ, రంగంలో తమకంటూ గుర్తింపును పొందిన దాదాపు రెండు వందల మంది సంఘ సేవకులకు గుర్తించి అవార్డుల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కాకుమాను జ్యోతికి భారత ఉత్తమ సేవా రత్న పురస్కారం 2023 అందచేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కాకుమాను జ్యోతి మాట్లాడుతు భారత ఉత్తమ సేవారత్న2023 అవార్డు తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు మునుముందు మరింత బాధ్యతో నిరుపేదలకు నిరాశయులకు ఆకలితో ఉన్న వారికి మానసిక వికలాంగులకు రోడ్ సైడ్ నిర్భాగ్యులకు అనాధలకు వృద్ధులకు సేవలను అందించుటకు నిస్వార్థంగా మరింత కృషి చేయగలనని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛంద సంస్థ సభ్యులు హెచ్. హె?లీ ప్రిన్స్ విద్యా వైద్య ఆధ్యాత్మిక సాంస్కృతిక స్వచ్ఛంద సేవాసంస్థ చేర్మెన్ కొమ్ము ప్రవీణ్ కుమార్, డాక్టర్ సమీరా, బలగాము సహదేవ్, కడారి అన్నపూర్ణ, పి. ఉషా రాణి, జి. జగదాంబ, పి. జ్యోష్న, బి. ప్రేమలత, చ. శాంత కుమారి, పి. యాదమ్మ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ గవర్నర్ అధ్యక్షతన మణిపూర్‌లో శాంతి కమిటీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, జూన్ 12:మణిపూర్ గవర్నర్ అధ్యక్షతన మణిపూర్‌లో శాంతి కమిటీని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిటీలో రాష్ట్ర ముఖ్యమంత్రి, కొందరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సభ్యులుగా ఉంటారు. విశ్రాంత ప్రభుత్వాధికార్లు, విద్యావేత్తలు, సాహితీవేత్తలు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రతినిధులు కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు.

రాష్ట్రంలోని శాంతి పునఃస్థాపన ప్రక్రియను ఆ కమిటీ చేపడుతుంది. ఇందుకోసం, ఘర్షణ పడుతున్న పార్టీలు/ వర్గాల మధ్య శాంతియుత చర్చలు సహా వివిధ నిర్ణయాలు తీసుకుంటుంది. సామాజిక ఐక్యత, పరస్పర అవగాహనను బలోపేతం చేయడం, జాతుల మధ్య స్నేహపూర్వక చర్చలు జరిగేలా చేస్తుంది.

కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా 29 మే 2023 నుంచి జూన్ 1, 2023 వరకు మణిపూర్ రాష్ట్రంలో పర్యటించారు. అక్కడి పరిస్థితిని సమీక్షించిన తర్వాత శాంతి కమిటీని ఏర్పాటు చేశారు.

# ఫస్ట్ టైం జగన్ నోటి నుంచి బీజేపీ మీద కొన్ని కామెంట్స్

## -బీజేపీ టీడీపీ పొత్తులకు ఇండైరెక్ట్ గా జగన్ కన్ ఫర్మ్ చేసినట్లేనా!

అమరావతి జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీజేపీ విషయంలో జగన్ ఎపుడూ ఎక్కడా ఎలాంటి కామెంట్స్ చేసి ఎరగరు. ఆయన 2019 ముందు విపక్షంలో ఉన్నపుడు కూడా మోడీ అమిత్ షాలను నేరుగా ఎపుడూ విమర్శించినదీ లేదు. ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తూ వచ్చారు. కేంద్రం ఇవ్వాలని అంటూ వచ్చారు. అంతే తప్ప ఎవరికీ టార్గెట్ చేయలేదు. ఇక 2019లో అధికారం చేతిలో పడ్డాక ఆయన కేంద్రంతో చాలా పెద్ద ఎత్తున సఖ్యతను నెరిపారు. కేంద్రం సహకారం అవసరం అన్నారు. పేచీ పడి ఏమీ తెచ్చుకోలేము కదా అని పెద్ద తరహా రాజకీయాన్నే ఆయన చేస్తూ వచ్చారు అలా నాలుగేళ్ళ కాలం గడచింది. ఇపుడు ఎన్నికల సీజన్ స్టార్ట్ అయింది. బీజేపీ తెలుగు రాష్ట్రాలలో తన వాటా కోసం చూస్తోంది. పొత్తులకు జగన్ సుముఖంగా ఉంటే బీజేపీ వేరే వైపు చూసేది కాదు కానీ బీజేపీతో పొత్తు పెట్టుకుంటే వైసీపీకి ఉన్న హార్డ్ కోర్ ఓటు బ్యాంక్ పూర్తిగా పోతుంది. ఎస్సీ మైనార్టీలలో వైసీపీ పట్టు పోతుంది. దాంతో జగన్ పొత్తులకు ఎపుడూ నో అనే చెబుతూ వస్తారు. మరి ఏపీలో బీజేపీ రాజకీయ కథ సవ్యంగా సాఫీగా సాగాలీ అంటే పొత్తులు అవసరం. మరో వైపు టీడీపీ పొత్తులకు సై అంటోంది. ఆ పార్టీ బీజేపీని ఇన్వైట్ చేస్తోంది. నాలుగేళ్ళుగా బీజేపీ వెంట పడుతోంది. మరి కోరి అడుగుతున్న వారు ఒక వైపు పొత్తులకు సుముఖంగా లేని వైసీపీ మరోవైపు. అందుకే బీజేపీ తన రాజకీయ అవసరాల రిత్యా టీడీపీ వైపు మొగ్గుతోంది. అదే టైంలో నాలుగేళ్ళుగా కేంద్రంతో సఖ్యతగా ఉంటూ అనేక బిల్లులకు సహకరించిన జగన్ కి టాటా చెబుతోంది. అమిత్ షా అయినా జేపీ నడ్డా అయినా చేసింది అదే. జగన్ మీద నేరుగా వారు టార్గెట్ చేస్తున్నారు. దాంతో వైసీపీ కూడా ఈ పరిణామాలను ఊహించిందో లేక జరిగిన తరువాత డైజెస్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తోందో ఏమో కానీ ఫస్ట్ టైం జగన్ నోటి నుంచి బీజేపీ మీద కొన్ని కామెంట్స్ వచ్చాయి. తనకు బీజేపీ అండ కూడా లేదంటూ జగన్ జనం ముందే చెప్పుకున్నారు. తాను ఎల్లో మీడియా విష ప్రచారం మీద అలాగే అవినీతి అక్రమాల మీద పోరాడుతున్నానని చెప్పారు. ఈ పోరాటంలో తనకు ఎల్లో మీడియా ఎదురు నిలిచించని టీడీపీ దత్తపుత్రుడు కూడా తనకు పూర్తిగా ప్రత్యర్థులు అన్నారు. ఇపుడు వారితో పాటు బీజేపీ కూడా అండ తనకు లేదని జగన్ చెప్పుకొచ్చారు. తాను పూర్తిగా దేవుడిని జనాలను నమ్ముకున్నానని జగన్ తేల్చేశారు. తనకు జనం ఆశీస్సులు దేవుడి దీవెనలు ఉంటే చాలని జగన్ పేర్కొన్నారు. మొత్తానికి జగన్ నోటి వెంట బీజేపీ అండ లేదు అన్న మాట రావడం అంటే బీజేపీ టీడీపీ పొత్తులకు ఇండైరెక్ట్ గా కన్ ఫర్మ్ చేసినట్లే అంటున్నారు. రానున్న రోజుల్లో ఏపీ రాజకీయాలు కీలకమైన మలుపు తిరగడానికి ఎంతో స్కోప్ ఉంది. జగన్ వ్యాఖ్యలు చూస్తూంటే అదే నిజం అనిపిస్తోంది.

# తొలి జాతీయ శిక్షణ సదస్సుకు ప్రధానమంత్రి శ్రీకారం

న్యూఢిల్లీ, జూన్ 12: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోగల అంతర్జాతీయ ప్రదర్శన–సమావేశ కేంద్రంలో తొట్టతొలి జాతీయ శిక్షణా సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా తన అపార రాజకీయ–పాలనానుభవం ఆధారిత వృత్తాంతాలు, కథనాలతో ఆయన ప్రసంగం కొనసాగింది. ఈ మేరకు ప్రభుత్వ పనితీరులో సేవా దృక్పథం, సామాన్యుల ఆకాంక్షలు నెరవేర్చడంలో కర్తవ్య నిర్వహణ వంటి అంశాలపై పలు ఉదాహరణలను ఉటంకించారు. అంతేకాకుండా వ్యవస్థ నిర్వహణలో అధికార సోపాన క్రమాన్ని అధిగమించడంతోపాటు ప్రతి ఒక్కరి అనుభవాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. అలాగే ప్రజా భాగస్వామ్యానికిగల ప్రాధాన్యం, వ్యవస్థను నిత్యనూతనంగా రూపొందిస్తూ నవోత్తేజం నింపడంలో ఉత్సాహం చూపడం వంటి అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వ సిబ్బంది కర్తవ్య నిర్వహణలో ఈ అంశాలను అంతర్భాగంగా మార్చడం లక్ష్యంగా శిక్షణ కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు.

ప్రస్తుతం ప్రధానమంత్రిగా, లోగడ ముఖ్యమంత్రిగా తన అనుభవాన్ని ప్రస్తావిస్తూ– అంకిత భావం, ప్రతిభగల అధికారుల కొరత ప్రభుత్వాల్లో ఎన్నడూ లేదని గుర్తుచేశారు. భారత సాయుధ దళాల వ్యవస్థ ప్రజల్లో అనితరసాధ్యమైన విశ్వసనీయతను పొందడాన్ని శ్రీ మోదీ ఉదాహరించారు. అదే తరహాలో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని ఇనుమడింపజేసే బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగిపైనా ఉందని స్పష్టం చేశారు. శిక్షణ అన్నది అధికారుల వ్యక్తిగత సామర్థ్యం పెంపుతోపాటు సంపూర్ణ ప్రభుత్వ దృక్పథాన్ని, ప్రజా భాగస్వామ్య స్ఫూర్తిని పెంచేదిగా ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు. అంతేకాకుండా శిక్షణ సంస్థల్లో నియామకాన్ని గతంలో ఒక శిక్షగా భావించే ధోరణి ఉండేదని, నేడు అది క్రమేణా మారుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వంలో భాగంగా దశాబ్దాలపాటు పనిచేసే సిబ్బందికి ఇలాంటి శిక్షణ సంస్థలు అత్యంత కీలకమైనవని ఆయన చెప్పారు.

అధికార యంత్రాంగంలో అడ్డం–నిలువు ఏకాకి ధోరణిని ప్రస్తావిస్తూ– అనుభవజ్ఞుల అన్వేషణలో సోపాన సంకెళ్లను తెంచుకోవాలని ఉన్నతాధికార యంత్రాంగానికి ప్రధానమంత్రి ఉద్బోధించారు. ప్రతి ఉద్యోగిలోనూ ప్రజా భాగస్వామ్య ప్రాధాన్యం నాటుకునే విధంగా శిక్షణ సాగాలని ఆయన నొక్కిచెప్పారు. ఈ అంశాన్ని విశదీకరిస్తూ– స్వచ్ఛ భారత్, ఆకాంక్షాత్మక జిల్లాలు, అమృత సరోవరాల నిర్మాణం వంటి కార్యక్రమాల విజయంసహా ప్రపంచ డిజిటల్ చెల్లింపుల్లో భారత్ వాటా గణనీయంగా నమోదు కావడంలో ప్రజా భాగస్వామ్యం కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు.

ప్రతి స్థాయిలో... ప్రతి ఒక్కరికీ శిక్షణ అవసరమని, ఈ దృక్కోణంలోనే 'ఐగాట్' కర్మయోగి వేదిక అందరికీ అటువంటి శిక్షణావకాశం కల్పిస్తూ సమానత భావనను ప్రోది చేస్తుందని ప్రధానమంత్రి చెప్పారు. ఈ నేపథ్యంలో 'ఐగాట్' కర్మయోగి వేదిక కింద శిక్షణ కోసం నమోదు చేసుకునేవారి సంఖ్య 10 లక్షల ప్రాథమిక స్థాయిని దాటిందని తెలిపారు. దీన్నిబట్టి వ్యవస్థలో దాదాపు ప్రతి ఒక్కరూ శిక్షణకు ఆసక్తి చూపుతున్నట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

ప్రభుత్వ సిబ్బంది ధోరణి, మనస్తత్వం, పని పద్ధతుల మెరుగుదలకు కర్మయోగి మిషన్ కృషి చేస్తుందని ప్రధాని చెప్పారు. అందువల్ల వారు సంతృప్తి, సంతోషంగా విధులు నిర్వహిస్తారని, ఫలితంగా పాలన యంత్రాంగ సహజ స్వభావం కూడా మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఒకరోజుపాటు సాగే ఈ సదస్సులో భాగంగా చర్చల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో శిక్షణ మౌలిక సదుపాయాల మెరుగుకు ఆచరణాత్మక సూచనలు–సలహాలు ఇవ్వాలని సూచించారు. ఈ సదస్సు నిర్వహణ క్రమబద్ధ వ్యవధులలో కొనసాగేలా సంస్థాగత యంత్రాంగాన్ని రూపొందించాలని కూడా ఆయన కోరారు.

# మొట్టమొదటి జాతీయ శిక్షణా సదస్సు ప్రారంభించనున్న ప్రధాని దేశవ్యాప్తంగా ఉన్న సివిల్ సర్వీసుల శిక్షణా సంస్థలు

న్యూఢిల్లీ, జూన్ 12:మొటమొదటి జాతీయ శిక్షణా సదస్సును ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ న్యూ ఢిల్లీ ప్రగతి మైదాన్ లోని ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్, కన్వెన్షన్ సెంటర్ లో జూన్ 11 ఉదయం పదిన్నరకు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు.

సివిల్ సర్వీసులలో సామర్థ్య నిర్మాణం ద్వారా పాలనా క్రమాన్ని, విధానాల అమలును మెరుగు పరచాలన్నది ప్రధాని మోదీ తరచూ వెల్లడించే అభిప్రాయం. ఆయన దార్శనికత మార్గదర్శనంలోనే 'మిషన్ కర్మయోగి' పేరుతో సివిల్ సర్వీసుల సామర్థ్య నిర్మాణ జాతీయ కార్యక్రమం రూపుదిద్దుకుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సరైన వైఖరి, నైపుణ్యం, జ్ఞానం ఉండేలా సివిల్ సర్వెంట్లను తీర్చిదిద్దటం దీని లక్ష్యం. ఆ దిశలో మరో అడుగే ఈ సదస్సు.

సామర్థ్య నిర్మాణ కమిషన్ ఆధ్వర్యంలో ఈ జాతీయ శిక్షణా సదస్సు జరుగుతోంది. సివిల్ సర్వీసుల శిక్షణా సంస్థల మధ్య సహకారాన్ని పెంచటం, దేశ వ్యాప్తంగా ఉన్న ఆ సంస్థల మౌలిక వసతులను పరిష్ట పరచటం దీని లక్ష్యం.

కేంద్ర శిక్షణా సంస్థలు, రాష్ట్ర పరిపాలనా శిక్షణా సంస్థలు, ప్రాంతీయ, మండల శిక్షణా సంస్థలు పరిశోధనా సంస్థలు ప్రతినిధులు దాదాపు 1500 మందికి పైగా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల, స్థానిక ప్రభుత్వాల సివిల్ సర్వెంట్ల తోబాటు ప్రైవేట్ రంగ నిపుణులు కూడా ఈ చర్చలలో పాల్గొంటారు. ఈ వైవిధ్య భరితమైన సమావేశం లో అభిప్రాయాల మార్పిడి జరగటం తోబాటు ఎదురవుతున్న సవాళ్ళను, అందుబాటులో ఉన్న అవకాశాలను గుర్తించటం, ఆచరణాత్మక పరిష్కారాలు రూపొందించటం, సమగ్రమైన వ్యూహాలతో సామర్థ్య నిర్మాణం జరుగుతాయి. ఈ సదస్సులో ఎనిమిది బృంద చర్చలు జరుగుతాయి. ఒక్కొక్కటి సివిల్ సర్వీసులకు సంబంధించిన అధ్యాపక అభివృద్ధి, శిక్షణా ప్రభావ అధ్యయనం, వివిధ అంశాల డిజిటైజేషన్ వంటి ఒక్కో కీలకమైన అంశం మీద చర్చిస్తుంది.

# జగనన్న విద్యాకానుక విద్యార్థులకు వరం.. మంత్రి బుగ్గన



అమరావతి, జూన్ 12:జగనన్న విద్యాకానుక విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఓ వరమని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి బుగ్గన పాల్గొన్నారు. తన చిన్నతనంలో కొత్త బట్టలు, షూలు లేకపోవడం లోటుగా అనిపించేదన్నారు. విద్యార్థులకు చిన్నతనంలో సహజంగా ఉండే సూక్ష్మమైన విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. తమకు లేదనే బాధలేకుండా విద్యార్థులందరికీ సమానంగా అన్నీ ఉండాలనే జగనన్న విద్యాకానుక తీసుకొచ్చారన్నారు. గత నాలుగేళ్ల క్రితం వరకూ టాయిలెట్ల వసతి సహా మౌలిక సదుపాయాలు సమగ్రంగా ఉండేవి కావన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. వాగులు, వంకలు దాటి, రోడ్లు, లైట్లు, రవాణా సౌకర్యాలు సహా ఏ వసతిలేని కాలంలోనే ఎంతో మంది సమాజాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారన్నారు. అన్ని వసతులు సమకూరుతున్న నేపథ్యంలో ఇక సమాజాన్ని మార్చేలా, విూ కుటుంబాన్ని నిలబెట్టేలా విద్యనభ్యసించాలన్నారు. సదుపాయాల కల్పన బాధ్యతంతా ప్రభుత్వానిది, కష్టపడి చదివి ఎదిగే పని మాత్రమే మీదని మంత్రి బుగ్గన అన్నారు.

మొట్టమొదట బల్బ్ కనిపెట్టి ప్రపంచానికే వెలుగు పంచిన సైంటిస్ట్ థామస్ అల్వా ఎడిసన్ చిన్నతనం నాటి కథను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారన్నారు. 60 ఏళ్ల వయసులో టెలిగ్రాఫ్ కనిపెట్టే సమయంలో అగ్ని ప్రమాదం జరిగినా మళ్లీ పట్టుదలతో టెలిగ్రాఫ్ ని కనిపెట్టారు.. పట్టుదలను వీడవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్, మండలి సభ్యులు మధుసూదన్, కర్నూలు జిల్లా కలెక్టర్ జి. సృజన, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ–బీఆర్ఎస్ మధ్య ఒప్పందం వల్లే కవితను ఈడీ అరెస్టు చేయలేదా?

న్యూ డిల్లీ జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవితపై సీబీఐ కేసు బీజేపీకి పెద్ద తలనొప్పిగా మారింది. లిక్కర్ స్కామ్ లో సౌత్ గ్రూప్ తరపున కల్వకుంట్ల కవితే సూత్రదారని సీబీఐ ఈడీ పదేపదే చెప్పాయి. స్కామ్ లో చేతులుమారిన డబ్బులు. 150 కోట్లే. ఎమౌంట్ తక్కువే అయినా ఇందులో ఇరుక్కున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల నేపథ్యం కారణంగా కేసు దేశంలోనే సంచలనంగా మారింది. కవిత అరెస్టుపై బీజేపీ చీఫ్ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలే కమలానికి ఎంత తలనొప్పిగా మారిందో అర్థమైపోతోంది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కల్వకుంట్ల కవిత మనీష్ శిసోడియా సత్యేంద్రజైన్ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో పాటు ఆయన కొడుకు ఒక అరబిందో ఫార్మా కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి కవిత భర్త అనీల్ తదితరులపై అనేక ఆరోపణలు వినబడుతున్నాయి. ఇంతమంది ప్రముఖులు ఇరుక్కున్నారు కాబట్టే కేసు సంచలనంగా మారింది. మిగిలిన వాళ్ళను పక్కనపెట్టినా కవిత వ్యవహారం మాత్రం తెలంగాణాలో హాట్ టాపిక్ అయిపోయింది. కవిత అరెస్టవుతుందని అందరు అనుకున్నారు. ఇదే విషయాన్ని కేసీయార్ కూడా ప్రకటించారు. అయితే ఈడీ ఇంతవరకు కవితను అరెస్టు చేయలేదు. దాంతో బీజేపీ బీఆర్ఎస్ కుమ్మక్కయినట్లు కాంగ్రెస్ నేతలు పదేపదే ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై బండి మాట్లాడుతు స్కామ్ ను సీబీఐ ఈడీ దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తు జరుగుతోంది కాబట్టి కవితను ఇంకా అరెస్టు చేయలేదేమో అన్నారు. కవితను అరెస్టుచేయనంత మాత్రాన బీజేపీ బీఆర్ఎస్ కుమ్మకైనట్లు ఆరోపిస్తే ఎలాగంటు మొత్తుకున్నారు. తప్పుచేసిన వాళ్ళెంతటి వాళ్ళయినా జైలుకు వెళ్ళక తప్పదని చెప్పారు. అయితే బండి చెప్పిందే నిజమైతే మరి దర్యాప్తు చేస్తున్నపుడే కదా స్కామ్ లో పాత్రదారులంటు చాలామందిని అరెస్టుచేసింది. మరి దర్యాప్తు జరుగుతుండగానే వీళ్ళని ఈడీ ఎలా అరెస్టుచేసినట్లు ? విచారణ చేసిన వాళ్ళల్లో కేజ్రీవాల్ కవిత అనీల్ ను మాత్రమే ఈడీ అరెస్టుచేయలేదు. మిగిలిన వాళ్ళందరినీ అరెస్టుచేసిన విషయం తెలిసిందే. ఇంతమందిని అరెస్టుచేసిన ఈడీ కవితను అరెస్టు చేయకపోవటంతోనే బీజేపీ–బీఆర్ఎస్ మధ్య ఒప్పందం జరిగినట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో ఇదే రెండుపార్టీలకు మధ్య పెద్ద సమస్యగా మారేట్లుందని అనుకుంటున్నారు.

# 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కొత్త ఆలోచనలు

## నూతన ఆవిష్కరణలతో ముందుకు రండి: బీహార్‌లోని గోపాల్ నారాయణ్ సింగ్

న్యూఢిల్లీ, జూన్ 12:రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ దేశంలోని యువకులు కొత్త ఆలోచనలు మరియు ఆవిష్కరణలతో ముందుకు రావాలని మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఊహించిన విధంగా 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు. జూన్ 10, 2023న బీహార్‌లోని రోహతాస్ జిల్లాలో గోపాల్ నారాయణ్ సింగ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగించారు.

భారతదేశం స్వర్ణయుగంలోకి ప్రవేశించిందని, 2047 నాటికి 'అమృత్ కాల్' ముగింపులో అభివృద్ధి చెందిన దేశంగా అపూర్వమైన వేగంతో దూసుకుపోతోందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కి చెప్పారు. ప్రభుత్వ ప్రయత్నాల కారణంగా, భారతదేశం ప్రపంచంలోని మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందని, 2027 నాటికి ఇది మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పెట్టుబడి సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక పేర్కొంది.

రక్షణ మంత్రి దేశంలో స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్ పెరుగుదలపై మాట్లాడుతూ, ఏడు-ఎనిమిదేళ్ల క్రితం కేవలం 500 గా ఉండే స్టార్టప్‌ల సంఖ్య100 యునికార్న్‌లతో సహా నేడు దాదాపు లక్షకు పెరిగింది. దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లి మానవాళి అభివృద్ధికి దోహదపడే సామర్థ్యం యువతకు ఉందని ఉద్ఘాటించారు.

విద్య మరియు విజ్ఞానాన్ని పొందడంపై దృష్టి సారించటం తో పాటు దేశ సంస్కృతులు, విలువలు మరియు సంప్రదాయాలతో వాటిని అనుసంధానం చేయడంపై దృష్టి పెట్టాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ విద్యార్థులను కోరారు. "మీ విలువలు ప్రపంచంలో మీ గుర్తింపు మాత్రమే కాదు, మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు దేశానికి కూడా గుర్తింపు" అని ఆయన అన్నారు.

భారతదేశం ఒక వ్యక్తి యొక్క విలువను అతని/ఆమె జ్ఞానం ద్వారా మాత్రమే కాకుండా, విలువలు మరియు ప్రవర్తన ద్వారా అలాగే అతని నైపుణ్యం, అలాగే దానిని ఎంత సమర్థంగా ఉపయోగించబడుతుందనే దాని ద్వారా కూడా వ్యక్తి యొక్క విలువను అంచనా వేసే దేశం అని హైలైట్ చేస్తూ, రక్షణ మంత్రి వ్యక్తిత్వ నిర్మాణంపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అహం, మితిమీరిన ఆత్మవిశ్వాసం మరియు స్వీయ-కేంద్రీకృత వైఖరి వృద్ధికి పెద్ద అడ్డంకులు అని, ప్రతి ఒక్కరినీ ప్రగతి పథంలో తీసుకెళ్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా ఉండాలని ఆయన అన్నారు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ విద్యార్థులు తమను తాము ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు, అయితే విద్యా సంస్థలు వారిని విద్యా మరియు వారి మానసిక వికాస స్థాయిని పెంచుతాయి. ఒక వ్యక్తి ఆధ్యాత్మిక స్పృహను పెంపొందించుకున్నప్పుడు, అతను / ఆమె దేశ అభివృద్ధి తో తన స్వంత అభివృద్ధి అని ఆలోచిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

విద్యార్థుల హృదయాలు మరియు మనస్సులలో శాశ్వతమైన అభ్యాస జ్యోతిని వెలిగించాలని రక్షణ మంత్రి ఉపాధ్యాయ సోదరులకు పిలుపునిచ్చారు. ఇది వ్యక్తి యొక్క వ్యక్తిత్వంలో అత్యంత కీలకమైన భాగమని, ఇది వ్యక్తిగత ఎదుగుదలను మాత్రమే కాకుండా, సమాజ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది.

# డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో జరిగిన పాసింగ్

## అవుట్ పరేడ్‌లో పాల్గొన్న చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే

న్యూఢిల్లీ, జూన్ 12:ఈరోజు డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ (ఎఓం)లో శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్ల పాసింగ్ అవుట్ పరేడ్ (ఖూఖ)ని ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. 152 రెగ్యులర్ కోర్సులు, 135 మంది టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సులకు చెందిన మొత్తం 374 మంది క్యాడెట్‌లు, ఏడు మిత్ర దేశాలకు చెందిన 42 మంది క్యాడెట్‌లు ఇండియన్ మిలిటరీ అకాడమీలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి క్యాడెట్‌ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. భారత సైన్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లు విధి నిర్వహణ చేపడతారు.

నాయకత్వం, స్వీయ-క్రమశిక్షణ యుద్ధ కళ లో శిక్షణ ఇస్తున్న ప్రముఖ సంస్థలలో ఒకటిగా ఇండియన్ మిలిటరీ అకాడమీ గుర్తింపు పొందింది. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు పాసింగ్ అవుట్ పరేడ్ లో పాల్గొంటారు. యుద్ధ రంగంలో ప్రవేశించి రాణించడానికి అవసరమైన మేధో, నైతిక , శారీరక దారుఢ్యం అభివృద్ధి చేయడం లక్ష్యంగాఇండియన్ మిలిటరీ అకాడమీ శిక్షణా కార్యక్రమాలు అమలు జరుగుతాయి. ఇండియన్ మిలిటరీ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు భారత సైన్యంలో ప్రవేశించడానికి అవసరమైన దేశభక్తి, వ్యక్తిత్వం, చైతన్యం, చొరవ , అవగాహన లాంటి అంశాలలో కఠిన శిక్షణ పొందుతారు.

శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్లను చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే అభినందించారు. క్రమశిక్షణ, అవగాహన తో సాగిన పాసింగ్ అవుట్ పరేడ్ క్యాడెట్లు పొందిన శిక్షణ, నాయకత్వ లక్షణాలకు నిదర్శనం అని అన్నారు. భవిష్యత్తు సైనిక సిబ్బందికి శిక్షణ ఇచ్చిన ఇండియన్ మిలిటరీ అకాడమీ బోధకులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

పాసింగ్ అవుట్ పరేడ్ లో పాల్గొన్న క్యాడెట్లను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ మాట్లాడారు. "సైనిక వృత్తి అన్ని వృత్తుల కంటే గొప్పది. దీని ద్వారా యూనిఫాం ధరించి, నిస్వార్థ భక్తితో మీ మాతృభూమికి సేవ చేయడానికి మీకు అపూర్వమైన అవకాశం లభిస్తుంది. ఇది ఒక లక్ష్యంతో సాగే వృత్తి. విధి నిర్వహణ ఒకోసారి ప్రాణ త్యాగం కూడా కోరుతుంది. రాబోయే సంవత్సరాల్లో దృఢ నిశ్చయం, దృఢ సంకల్పం అచంచలమైన సంకల్పం తో పనిచేసి త్రివర్ణ పతాకం గౌరవాన్ని కాపాడే అవకాశం కలుగుతుంది." అని జనరల్ మనోజ్ పాండే అన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న క్యాడెట్ల తల్లిదండ్రులను జనరల్ మనోజ్ పాండే అభినందనలు తెలిపారు. " భారత సైన్యంలో పూర్తి స్థాయిలో శిక్షణ పూర్తి చేసుకున్న వారి తల్లిదండ్రులు , సంరక్షకులకు నా అభినందనలు. పిల్లల్ని క్రమశిక్షణతో పెంచడంలో మీరు పోషించిన పాత్రకు నా అభినందనలు. తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సాహం లేకుండా పిల్లలు జీవితంలో రాణించలేరు. శిక్షణ పూర్తి చేసుకుని క్యాడెట్లగా సైన్యంలోకి ప్రవేశిస్తున్న వారు భవిష్యత్తులో నాయకులు గా మారుతారు. మీ విలువైన సహకారానికి దేశం రుణపడి ఉంటుంది '' అని జనరల్ మనోజ్ పాండే వ్యాఖ్యానించారు.

శిక్షణ పూర్తి చేసుకున్న విదేశాలకు చెందిన క్యాడెట్లను జనరల్ మనోజ్ పాండే ప్రత్యేకంగా అభినందించారు. అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న వివిధ స్నేహపూర్వక విదేశీ దేశాలకు చెందిన నలభై రెండు (42) క్యాడెట్‌లను నేను అభినందిస్తున్నాను. మీ దేశ రాయబారులుగా వచ్చిన మీరు అకాడమీలో పొందిన శిక్షణ, గడిపిన రోజులను కలకాలం గుర్తు చేసుకోవాలి. ఇండియన్ మిలిటరీ అకాడమీ లో మీరు పొందిన మీకు శిక్షణ వృత్తిపరంగా, వ్యక్తిగతంగా మీ ఎదుగుదలకు ఉపయోగపడుతుంది. దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను ఖచ్చితంగా బలోపేతం చేస్తుంది." అని జనరల్ మనోజ్ పాండే అన్నారు.

పాసింగ్ ఔట్ పరేడ్ అనంతరం "పిప్పింగ్ సెర్మనీ" జరిగింది, ఇందులో మెరుస్తున్న ఇత్తడి నక్షత్రాలు భారతీయ సైన్యం లో కొత్తగా ప్రవేశించిన అధికారులు ఇత్తడి నక్షత్రాలను తమ తల్లిదండ్రుల నుంచి స్వీకరించారు. లెఫ్టినెంట్ హోదాలో శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఉత్తర, పశ్చిమ సరిహద్దు తో సహా దేశవ్యాప్తంగా ఉన్న వారి సంబంధిత యూనిట్లలో చేరతారు.

# ఆధునిక ఫిషింగ్ హార్బర్‌లు, ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం

## రూ.7,500 కోట్లకు పైగా ప్రాజెక్టులను ఆమోదించింది: పర్షోత్తమ్ రూపాలా

న్యూఢిల్లీ, జూన్ 12:కొచ్చిన్లోని కొచ్చిన్ పోర్ట్ అథారిటీ విల్లింగ్‌డన్ ఐలాండ్‌లోని తోప్పుంపాడి, సాముద్రికా హాల్‌లో కొచ్చిన్ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ, అత్యాధునికీకరణ ప్రాజెక్టుకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమల మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా, ఓడరేవుల షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్నాకుళం లోక్‌సభ నియోజకవర్గం పార్లమెంటు సభ్యుడు శ్రీ హిబీ ఈడెన్, కొచ్చి నియోజకవర్గ శాసనసభ సభ్యుడు శ్రీ కె.జె.మాక్సీ, ఎర్నాకుళం నియోజకవర్గ శాసనసభ సభ్యుడు శ్రీ టి.జె.వినోద్, కొచ్చి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అడ్వకేట్. ఎం. అనిల్ కుమార్, మత్స్య మంత్రిత్వ మరియు పాడిపరిశ్రమల శాఖ ప్రత్యేక విధి అధికారి డాక్టర్ అభిలాక్ష్ లిఖి, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సువర్ణ చంద్రప్పరగారి, కేరళ మత్స్యశాఖ కు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ. కె.ఎస్. శ్రీనివాస్, కొచ్చిన్ పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్, డాక్టర్ ఎం బీనా తదితరులు







పాల్గొన్నారు. భారత ప్రభుత్వపు మత్స్య శాఖ, పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమల శాఖ పీఎంఎంఎస్‌వై కింద రూ.100 కోట్ల కేంద్ర ఆర్థిక సహాయంతో తొప్పుంపాడి వద్ద కొచ్చిన్ ఫిషింగ్ హార్బర్‌ను ఆధునీకరించడం మరియు మెరుగుపరచడం కోసం మొత్తం రూ.169.17 కోట్లతో కొచ్చిన్ పోర్ట్ ట్రస్ట్ చేసిన ప్రతిపాదనకు మార్చి 2022లో భారతదేశం ఓడరేవుల మంత్రిత్వ శాఖతో కలిసి ఆమోదం తెలిపింది. సాగరమాల కింద ఈ పనులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కొచ్చిన్ ఫిషింగ్ హార్బర్‌లో పనిచేస్తున్న 700 ఫిషింగ్ బోట్‌లకు ప్రయోజనం చేకూరుస్తుంది, ఇది సుమారు 10000 మంది మత్స్యకారుల ప్రత్యక్ష జీవనోపాధికి, విలువ గొలుసులో దాదాపు 30, 000 మంది మత్స్యకారుల పరోక్ష జీవనోపాధికి తోడ్పడుతుంది. ఆధునికీకరణ ప్రాజెక్ట్ పరిశుభ్రమైన పరిస్థితులలో గణనీయమైన మెరుగుదలకు తోడ్పడుతుందని మరియు చేపలు మరియు చేపల ఉత్పత్తుల ఎగుమతి ద్వారా ఆదాయాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఎయిర్ కండిషన్డ్ వేలం హాళ్లు, ఫిష్ డ్రెస్సింగ్ యూనిట్, ప్యాకేజింగ్ యూనిట్, అంతర్గత రోడ్లు, లోడింగ్ ఓ అన్‌లోడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆఫీస్, డార్మిటరీ మరియు ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం ఆధునీకరణ కింద చేపట్టిన ప్రధాన కార్యకలాపాలు. శీతల గిడ్డంగులు, స్లర్రి ఓ ట్యూబ్ ఐస్ ప్లాంట్ల ఏర్పాటు, మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ సౌకర్యం, రివర్స్ ఆస్మాసిస్ ప్లాంట్, ఫుడ్ కోర్ట్, రిటైల్ మార్కెట్ మొదలైన భాగాలను కలిగి ఉన్న ఈ ప్రాజెక్ట్ రూ.55.85 కోట్లు. ఇది పీపీపీ భాగంగా కలిగి ఉంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా మాట్లాడుతూ సర్కారు రూ. 7,500 కోట్లకు పైగా ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిందని అన్నారు. ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎఫ్.ఐ.డి.ఎఫ్), సాగరమాల పథకం మరియు ప్రధాన మంత్రి మత్స్య యోజన (పీఎంఎంఎస్వై) పథకం కింద ఆధునిక ఫిషింగ్ హార్బర్‌లు మరియు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌ల అభివృద్ధి కోసం అవసరమైన ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.

# 'కుసుమ జగదీశ్ నేత' సేవలు చిరస్మరణీయం : తెలంగాణ పద్మశాలి మహాసభ

హైదరాబాద్ జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ములుగు జిల్లా పరిషత్ చైర్మన్, పద్మశాలి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమ నాయకుడు 'కుసుమ జగదీశ్ నేత' అకాల మరణం పట్ల తెలంగాణ పద్మశాలి మహాసభ (టీపీఎంఎస్) సంతాపాన్ని తెలియజేసింది.

తెలంగాణ ఉద్యమంలో ఆయన తనదైన పాత్రను పోషించి క్రియాశీలకంగా పనిచేసారని, పద్మశాలీల చైతన్యానికి, సమాజ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని 'తెలంగాణ పద్మశాలి మహాసభ' కోఆర్డినేటర్లు బింగి ప్రవీణ్ కుమార్ నేత, తుమ్మ కృష్ణమూర్తి నేత తెలిపారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతం నుంచి నాయకుడిగా ఎదిగిన కుసుమ జగదీశ్ నేత అణగారిన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, రాజకీయ చైతన్యంలో ఆయన స్ఫూర్తిని భావితరాలు అందిపుచ్చుకోవాలని తెలంగాణ పద్మశాలి మహాసభ కోరింది.

జగదీశ్ నేత సమాజానికి అందించిన సేవలు మర్చిపోలేనివని, ఆయన ఆశయాల సాధనకై తెలంగాణ పద్మశాలి మహాసభ అవిరళ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి మహాసభ స్పష్టం చేసింది, కుసుమ జగదీశ్ నేత కుటుంబసభ్యులకు వెన్నుదన్నుగా ఉంటామని మహాసభ కోఆర్డినేటర్లు బింగి ప్రవీణ్ కుమార్ నేత, తుమ్మ కృష్ణమూర్తి తెలిపారు.

# ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌ల ఉమ్మడి కార్యకలాపాలు

న్యూఢిల్లీ, జూన్ 12:అరేబియా సముద్రంలో 35 విమానాలకు పైగా సమన్వయపూరితమైన మోహరింపుతో, బహుళ వాహక కార్యకలాపాల ప్రదర్శనతో హిందూ మహాసముద్రంలో భారతీయ నావికాదళం సముద్రంలో తన ప్రబల నావికాదళ సామర్థ్యాలను ఆదివారం ప్రదర్శించింది. సముద్ర రంగంలో తన జాతీయ ప్రయోజనాలను, ప్రాంతీయ సుస్థిరతను నిర్వమించడం, సహకార భాగస్వామ్యాలను పెంచిపోషించాలన్న భారత్ నిబద్ధతను ఈ నావికాదళ పరాక్రమానికి సంబంధించిన ఈ ప్రదర్శన పట్టి చూపుతుంది.

హిందూ మహా సముద్రంలోను, వెలుపల సముద్ర భద్రత, శక్తి ప్రదర్శనను పెంచాలన్న భారత నావికాదళ అన్వేషణలో ఒక ముఖ్యమైన మైలు రాయిని ఇది సూచిస్తుంది. ఈ విన్యాసంలో విభిన్నమైన నౌకలు, జలాంతర్గాములు, విమానాల సముదాయంతో సహా ఎన్ఎస్ విక్రమాదిత్య, దేశీయంగా నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్ అన్న రెండు ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్స్ (విమాన వాహక నౌక)తో సముద్ర రంగంలో భారతదేశ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

విన్యాసాలలో కేంద్రంగా ఉన్న ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ లు ఎంఐజి-29 కె ఫైటర్ జెట్లు, ఎంహెచ్60ఆర్, కమోవ్, సీకింగ్, చేతక్ ఓ ఎఎల్‌హెచ్ హెలికాప్టర్లు సహా విస్తృతమైన విమానాలకు ప్రయోగ వేదికను అందించే ఫ్లోటింగ్ సావరిన్ ఎయిర్ ఫీల్డ్స్ ( తేలియాడే శ్రేష్ఠమైన విమానాశ్రయాలు)గా పని చేస్తాయి. ఈ చలనశీల స్థావరాలను ఎక్కడైనా మోహరించి, మిషన్ సౌలభ్యాన్ని పెంచడం, ఉద్భవిస్తున్న ముప్పులకు ఎప్పటికప్పుడు స్పందించడం, ప్రపంచవ్యాప్తంగా మన జాతీయ ప్రయోజనాలను పరిరక్షించేందుకు నిరంతర వాయు కార్యకలాపాలను నిర్వహించడానికి అనుమతిస్తుంది. ఇందుకు అదనంగా, ఈ ప్రాంతంలో ఉమ్మడి భద్రతా అవసరాలకు తోడ్పడే సామర్థ్యంతో, సన్నద్ధతతో భారతీయ నావికాదళం ఉందనే హామీని మన మిత్రులకు అవి ఇస్తాయి.

రెండు వాహక యుద్ధ బృంద కార్యకలాపాల విజయవంతమైన ప్రదర్శన అన్నది సముద్ర రంగంలో ఆధిపత్యాన్ని నిర్వహించేందుకు సముద్ర ఆధారిత వాయు శక్తి కీలక పాత్ర పోషిస్తుందనడానికి శక్తివంతమైన సాక్ష్యంగా ఉంటుంది.

భారత్ తన భద్రతా యంత్రాంగాన్ని బలోపేతం చేయడాన్ని కొనసాగిస్తున్నందున, దేశపు రక్షణ వ్యూహాన్ని రూపొందించడంలో, ప్రాంతీయ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్ల ప్రాముఖ్యత అత్యంత కీలకంగా ఉంటుంది.

# చంద్రబాబు ప్రభుత్వం అవినీతిలో బీజేపీ భాగస్వామ్యం ఉంది

### -చిత్తశుద్ధితో నడుస్తున్న వైసీపీ ప్రభుత్వంపై అమిత్ షా నిందలు
### - టీడీపీ ట్రాప్ లో పడిన బీజేపీ హైకమాండ్ : మండిపడ్డ వైవీ సుబ్బారెడ్డి

అమరావతి జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీలో తాజాగా పర్యటించి బహిరంగ సభల్లో ప్రసంగించిన బీజేపీ అగ్రనేతలు జేపీ నడ్డా అమిత్ షా... వైసీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. ముఖ్యంగా వైసీపీ నాలుగేళ్ల పాలన అవినీతిమయంగా మారిపోయిందంటూ విమర్శలకు దిగారు. ఈ మేరకు తమకు ఫిర్యాదులు అందుతున్నాయంటూ అమిత్ షా చెప్పుకొచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలపై తాజాగా వైవీ సుబ్బారెడ్డి స్పందించారు.బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఏపీ టూర్ కు వచ్చిన నడ్డా అమిత్ షా వరుసపెట్టి వైసీపీ సర్కార్ పై చేసిన విమర్శలపై అధికార పార్టీ మండిపడుతోంది. విశాఖలోని జ్ఞానాపురంలో ఎర్నిమాంబ దేవాలయం పునర్నిర్మాణ ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఈ మేరకు అమిత్ షా వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు.టీడీపీ ట్రాప్ లో బీజేపీ హైకమాండ్ పడిందని వైవీ ఆరోపించారు. అందువల్లే జగన్ సర్కార్ పై అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేశారని వైవీ విమర్శించారు. ఇదే సమయంలో... పసుపు కండువా మార్చి కాషాయ చొక్కాలు వేసుకున్న వాళ్ళు చెప్పిన మాటలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా పలకడం దారుణమని వైవీ సుబ్బారెడ్డి దుయ్యబట్టారు.

ఇక చిత్తశుద్ధితో నడుస్తున్న వైసీపీ ప్రభుత్వంపై అమిత్ షా నిందలు వేశారని ఆవేదన వ్యక్తం చేసిన సుబ్బారెడ్డి... తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం ఏం చేసిందో చెప్పి అప్పుడు ఉత్సవాలు జరుపుకుంటే బాగుండేదని సూచించారు. ఇదే క్రమంలో... 2014-19మధ్య చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన అవినీతిలో బీజేపీ భాగస్వామ్యం ఉందని వైవీ సంచలన ఆరోపణ చేశారు.ఇదే సమయంలో రాబోయే ఎన్నికల్లో తమకు 20 ఎంపీ సీట్లు ఇవ్వాలని అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కూడా వైవీ ఘాటుగా స్పందించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కనీసం ఒక్క మాటైనా చెప్పకుండా 20 పార్లమెంట్ సీట్లు ఇమ్మని ఓటర్లను ఎలా అడుగుతారని టీటీడీ ఛైర్మన్ ప్రశ్నించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి, ఎమ్మెల్యే



మహబూబ్‌నగర్, జూన్ 12: ముఖ్యమంత్రి కేసీఆర్ గద్వాల జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఏర్పాట్లు పరిశీలించేందుకు మంత్రి వెళ్తున్న క్రమంలో బెంగుళూరు హైవేలో వనపర్తి జిల్లా పెద్ద మందడి వద్ద బొలెరో వాహనం ప్రమాదానికి గురై బ్రిడ్జి మీదుగా కిందపడింది. తీవ్ర గాయాలైన బాధితులకు నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డితో పాటు సహాయంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిలిచారు.

తక్షణమే అంబులెన్స్ కు, స్థానిక పోలీస్ లతో మాట్లాడి సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు పై తీవ్ర గాయాలైన కార్మికులను ధైర్యాన్ని నింపి ఆటోలో ఎక్కించి ఆసుపత్రికి తరలించి తన మానవత్వాన్ని చాటారు.

అక్కడ ఉన్న వారందరూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేపట్టిన సహాయక చర్యలు పట్ల అభినందనలు తెలియజేశారు.

# పొరపాటా...గ్రహపాటా... పార్టీలో సంచలనంగా మారిన బండి వ్యాఖ్యలు

హైదరాబాద్ జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పొరబాటున చెప్పారా లేకపోతే మనసు లోని విషయం పొరబాటున బయటకు వచ్చేసిందా ? ఇపుడీ విషయమే కమలనాదుల కు అర్థంకావటంలేదు. ఇంతకీ విషయం ఏమిటంటే వేములవాడ నియోజకవర్గంలో బీజేపీ మీటింగు లో పార్టీ చీఫ్ బండి సంజయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో పోటీచేయటానికి పార్టీ తరపున అన్నీ నియోజకవర్గాల్లో అభ్యర్థులు కూడా లేరన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థుల ను ఢీకొనేంత స్థాయిలో బీజేపీ కి అన్నీ నియోజకవర్గాల్లో ధీటైన అభ్యర్థులు లేరని బండి చెప్పిన విషయం ఇపుడు పార్టీలో సంచలనంగా మారింది. నిజానికి బండి చెప్పినదాంట్లో తప్పేమీ లేదు. బీజేపీ కి అన్నీ నియోజకవర్గాల్లో గట్టి అభ్యర్థులు లేరన్న విషయం అందరికీ తెలిసిందే. 119 నియోజకవర్గాల్లో అభ్యర్థులు కూడా లేని పార్టీ అధికారం లోకి వచ్చేస్తుందని చెప్పుకోవటమే విచిత్రంగా ఉంది.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా అధికారం లోకి వచ్చేది మాత్రం బీజేపీ నే అని బండి ఇప్పటికి కొన్ని వందల సార్లు చెప్పుంటారు. బండి అబద్దాలు చెబుతున్నారని అందరికీ తెలుసు. పార్టీలో ఊపు తేవటం కోసం నేతలు ఏవేవో మాటలు చెబుతుంటారు.

బండి చెప్పేమాటలు కూడా ఇలాంటివే. అయితే ఇంతకాలం చెబుతున్న మాటల కు బండి నోటి వెంట పూర్తిభిన్నమైన మాటలు రావటంతో అందరు ఆశ్చర్యపోయారు. వాస్తవంగా చూస్తే బీజేపీ కి మహా అయితే ఓ 40 నియోజకవర్గాల్లో గట్టి నేతలుంటే ఉంటారంతే. మిగిలిన 79 నియోజకవర్గాల్లో ప్రత్యర్థులను గట్టిగా తట్టుకునేంత స్థాయి నేతలు బీజేపీ కి లేరు. అందుకనే ఇతర పార్టీల్లోని గట్టి నేతల కోసం వదేవదే గాలమేస్తున్నది.ఇపుడు పార్టీల్లో గట్టి నేతలు అనుకున్న వాళ్ళల్లో కూడా చాలామంది వలసనేతలే. కాంగ్రెస్ బీఆర్ఎస్ లో నుండి వచ్చిన నేతల్లో ఎప్పుడు ఎవరు మళ్ళీ తమ పార్టీల్లోకి తిరిగి వెళి పోతారో కూడా తెలీటంలేదు. కర్నాటక ఎన్నికల్లో ఘనవిజయంతో కాంగ్రెస్ నేతల్లో ఒక్కసారిగా ఊపు పెరిగిపోయింది.అందుకనే రాబోయే ఎన్నికల్లో అధికారం లోకి వచ్చే విషయం లో బీజేపీ ఇపుడు చప్పుడుచేయటంలేదు. సరిగ్గా ఈ సమయం లోనే వేములవాడ సమావేశంలో మాట్లాడుతు పార్టీ తరపున పోటీ చేయటానికి గట్టి అభ్యర్థులు లేరని చెప్పటం సంచలనంగా మారింది. మరి దీని ప్రభావం ఎలాగుంటుందో చూడాల్సిందే.

# అనధికార నిర్మాణాలతో అక్రమ వ్యాపారం

### -మున్సిపల్‌ను మరియు కష్టమర్లను ని మోసం చేస్తున్న వైనం
### -చర్యలకు శివసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ.సుదర్శన్ డిమాండ్

హైదరాబాద్ జూన్ 12 :అంబర్పేట్ శివమ్ రోడ్ ప్రశాంత్ నగర్ 2-2-2/బి మరియు 2-2-3/3/8/ం ఇంటినెంబర్ లో అక్రమ నిర్మాణం చేస్తూ మున్సిపల్ ను మరియు కస్టమర్లను ని మోసం చేస్తూ అనధికారికంగా ఫ్లాట్స్ కడుతూ ప్రజలకు గుడ్డిగా అమ్ముతున్నారని శివసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ.సుదర్శన్ ఆరోపించారు. సర్కిల్ 16 ఏసీపీ సాయిబాబా ఏరియాలో బిల్డింగ్ ఉన్నది జిహెచ్ఎంసి నుంచి ఓసీ తీసుకొని మరియు అనధికారికంగా కడుతూ ఇతరులకు అమ్ముతున్నాడని ఆయన పేర్కొన్నారు.దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను డిమాండ్ చేసారు. అదనంగా ఒక ఫ్లోర్ వేసి ఇతరులకు అమ్ముతున్న బిల్డింగ్ ఓనర్ గురు మూర్తి పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని హెచ్ ఎం సి అధికారులను కోరారు. ఓసి ను వెంటనే రద్దు చేయాలి ఈ బిల్డింగ్ ఓనర్ పై చర్యలు తీసుకోవాలని సుదర్శన్ డిమాండ్ చేసారు.

# ప్రపంచ దేశాల్లోని పురుషాంగం సైజులపై రిపోర్ట్...

### - ఇండియన్స్ ప్లేస్ ఎంతంటే?!

న్యూ డిల్లీ జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ప్రపంచ దేశాల్లో ఏ దేశస్తుల పురుషాంగం సైజు పెద్ద గా ఉంటుంది.. ఏ దేశస్తుల పురుషాంగం చిన్నగా ఉంటుంది.. ఆయా దేశాల్లోని పురుషాంగాల యావరేజ్ సైజ్ ఎంతుంటుంది.. ఈ లిస్ట్ లో భారతీయుల స్థానం ఎంత.. మొదలైన విషయాల పై ఒక నివేదిక విడుదలయ్యింది. ఈ రిపోర్ట్ ప్రకారం పురుషాంగం సైజు పురుషులందరికీ ఒకేలా ఉండదని తేలింది. దీంతో పాటు వివిధ దేశాల్లో స్తంభించినప్పుడు ప్రజల పురుషాంగం సగటు సైజు ఎంత అన్న లెక్కలు తెర పైకి వచ్చాయి!.ఆ లెక్కల ప్రకారం... ప్రపంచదేశాల్లో ఈక్వెడార్ దేశస్థులు పెద్ద పురుషాంగాల ను కలిగి ఉంటారని తేలింది. స్తంభించినప్పుడు ఆ దేశ ప్రజల పురుషాంగం సగటు సైజు 17.61 సెంటీమీటర్లు అని తేలింది. ఇదే సమయంలో పొడవైన పురుషాంగం కలిగిన ప్రజలు ఉండే లెక్కల్లో రెండో స్థానంలో కామెరూన్ దేశం ఉంది. అక్కడి పురుషుల అంగం సగటు సైజు 16.67 సెంటీమీటర్లట.ఆ తర్వాత 16.51 సెంటీమీటర్ల సగటు సైజు తో బొలీవియా దేశం మూడో స్థానంలో ఉండగా... 16.01 సెంటీమీటర్ల సగటు సైజు లో నాలుగో స్థానం లో హైతీ దేశం ఉంది. ఇదే క్రమంలో 15.89 సెంటీమీటర్ల సగటు సైజు తో సెనెగల్ దేశ పురుషులు ఉన్నట్లు రిపోర్ట్ చెబుతుంది.ఇక తర్వాతి స్థానాల్లో వరుసగా... క్యూబా నెదర్లాండ్ ఫ్రాన్స్ కెనడా ఈజిప్ట్ దేశాలు ఉన్నాయి. వీటి లో క్యూబా లో సగటు పురుషాంగం సైజు 15.87 సెంటీమీటర్లుగా ఉండా... నెదర్లాండ్స్ లో 15.87 ఫ్రాన్స్ లో 15.74 కెనడాలో 15.71 ఈజిప్టులో 15.69 సెంటీమీటర్లుగా ఉంది.

ఇక తర్వాతి స్థానాల్లో... ఇటలీలో 15.35 బ్రెజిల్ లో 15.22 మెక్సికో లో 14.92 అర్జెంటినా లో 14.88 జర్మనీ లో 14.52 సెంటీమీటర్లుగా పురుషాంగం సగటు సైజు ఉంది. ఇదే క్రమంలో... ఇంకా ఆస్ట్రేలియా లో 14.46 స్విట్జర్లాండ్ లో 14.35 ఉక్రెయిన్ లో 13.97 స్పెయిన్ లో 13.85 ఫిన్ లాండ్ లో 13.77 సెంటీమీటర్లుగా సగటు సైజు ఉంది.

ఇక ఈ లిస్ట్ లో భారతీయులు 29వ స్థానంలో ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం స్తంభించినప్పుడు భారతీయుల పురుషాంగం సగటు సైజు 13 .71 సెంటీమీటర్లు గా ఉంది. ఇక భారత్ తర్వాత ఈ లిస్టులో అమెరికా 13.58 జపాన్ 13.56 దక్షిణ కొరియా 13.16 బ్రిటన్ 13.13 చైనా 13.07 పాకిస్థాన్ 12.20 థాయిలాండ్ 11.45 బంగ్లాదేశ్ 11.20 శ్రీలంక 10.89 సెంటీమీటర్లతో ఉన్నాయని తెలుస్తుంది!

# శ్రీక్షేత్ర ఆలయంలోని వేడుకలో భక్తులు, పోలీసులకు మధ్య వాగ్వివాదం

ముంబై జూన్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మహారాష్ట్ర పూణె లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. వార్కారీ భక్తులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. పూణె నగరానికి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలండి పట్టణంలో గల శ్రీక్షేత్ర ఆలయంలోని ఓ వేడుక కోసం భక్తులు ఊరేగింపుగా వెళ్తున్న సమయంలో పోలీసులు, భక్తుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. కాగా, శ్రీకృష్ణుడి రూపమైన విఠోబా భక్తులు రాష్ట్రంలో పోలీసుల చర్యకు గురికావడం ఇదే తొలిసారి.అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులను నియంత్రించేందుకు లాఠీఛార్జ్ చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఆలయంలోకి 75 మందిని మాత్రమే అనుమతించాలని నిబంధనలు ఉండగా.. 400 మంది బలవంతంగా ఆలయంలోకి ప్రవేశించారని ఆరోపించారు. దీంతో వారిని నియంత్రించేందుకు లాఠీఛార్జ్ చేసినట్లు వారు పేర్కొన్నారు.అయితే, భక్తులపై లాఠీఛార్జ్ ఆరోపణలను ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఖండించారు. వార్కారీ కమ్యూనిటీపై ఎలాంటి లాఠీఛార్జ్ జరగలేదని నాగ్ పూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.'గతేడాది ఇదే ప్రదేశం (అలండీ)లో జరిగిన తొక్కిసలాట లాంటి పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకున్నాం. అందుకే తీర్థయాత్రలో పాల్గొనే భక్తులకు తక్కువ స్థాయిలో ఎంట్రీ పాసులు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో భాగంగానే ప్రతి బృందానికీ 75 పాసులు మాత్రమే జారీ చేయాలని నిర్ణయించాం' అని ఫడ్నవీస్ తెలిపారు. మరోవైపు ఈ ఘటనపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

